# రాఖీ పండుగతో ఆర్టీసీ కాసుల వర్షం

2లో

తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
DAILY REPORT
ఎడిటర్: బక్క రవీందర్
బుధవారం 21, ఆగస్టు 2024

సమస్య ఏదైనా
దాని వెనుక ఎవరున్నా...
నిజాన్ని నిర్భయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707

## రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తే..

# వీపు చింతపండు అయితది



- రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామన్న కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి మండిపాటు!
- అధికారం పోయినా బీఆర్ఎస్ నేతలకు అహంకారం తగ్గలేదని విమర్శ
- అనవసర ఆరోపణలు చేస్తే తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరిక
- డిసెంబర్ 9 లోపు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ

**హైదరాబాద్:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టి తీరుతామని%ొ% కొందరు సన్నాసులు.. రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే తొలగిస్తామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయినా.. బలుపు మాత్రం తగ్గలేదని.. రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తే.. వీపు చింతపండు అవుతుందని వార్నింగ్ ఇచ్చారు రేవంత్.రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా నేడు సోమాజీగూడ సర్కిల్ లో ఉన్న ఆయన విగ్రహానికి నివాళులర్పిన రేవంత్ మాట్లాడుతూ దమ్ముంటే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తామని హెచ్చరించారు. పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. 10ఏళ్లు అధికారంలో ఉండి.. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేని వారికి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం.. సచివాలయం బయట కాదు.. లోపల పెడతామని రేవంత్ అన్నారు. డిసెంబర్ 9 నాటికి తెలంగాణ తల్లి విగ్రహం పెడతామని స్పష్టం చేశారు."కేటీఆర్ తన తండ్రి విగ్రహాన్ని సచివాలయం ముందు పెట్టాలనుకున్నారంట.. కేసీఆర్ సచ్చేది ఎప్పుడు.. ఆయన విగ్రహాన్ని పెట్టేదెప్పుడు.. మీ అయ్యా తెలంగాణను పదేళ్లు దోచుకున్నాడు. దొంగలకు సచివాలయంలో స్థానం లేదు" అని రేవంత్ దుయ్యబట్టారు.సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే... తాము అధికారంలోకి వచ్చాక దానిని తొలగిస్తామన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికారం పోయినా బీఆర్ఎస్ నేతలకు ఇంకా అహంకారం తగ్గలేదని విమర్శించారు. అనవసర ఆరోపణలు చేస్తే బీఆర్ఎస్ నేతలను తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరించారు. డిసెంబర్ 9 లోపు సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.రాజీవ్ గాంధీ జయంతి

మిగతా 2లో

## గ్రామాల్లో

# మళ్లీ అభివృద్ధి వెలుగులు

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి :-** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో కీలకమైన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను బలోపేతం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 2014-19 మధ్య చేపట్టిన పలు కార్యక్రమాల ద్వారా నాడు గ్రామాల రూపు రేఖలు మార్చితే%ొ%.గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసి గ్రామాలను సమస్యలకు కేంద్రాలుగా మార్చిందని సీఎం అన్నారు. మళ్లీ గ్రామాల్లో వెలుగు తెచ్చేందుకు, మౌలిక వసతులు కల్పించేందుకు పంచాయతీ రాజ్ శాఖకు జవసత్వాలు అందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. ఒక ఇంటికి, ఒక గ్రామానికి, ఒక ప్రాంతానికి ఏమి అవసరమో గుర్తిస్తాం%ొ%సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఒక ఇంటికి అవసరమైన విద్యుత్, గ్యాస్, టాయిలెట్, నీటి కుళాయి వంటి వాటిని అందించేందుకు ప్రణాళికా బద్దంగా పనిచేయాలన్నారు. అలాగే ఒక గ్రామానికి అవసరమైన వీధి లైట్లు, డ్రైనేజీ కాలువలు, సిమెంటు రోడ్లు, తాగునీటి సరఫరా, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాల వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉందన్నారు. గ్రామం నుంచి సమీప ప్రాంతాల అనుసంధానం కోసం రోడ్లు, మార్కెట్ ప్లేస్ లు వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. వీటిని కూడా కనీస అవసరాలుగా గుర్తించి అందించేందుకు పంచాయతీ రాజ్ శాఖ సమగ్రమైన ప్రణాళికతో రానున్నరోజుల్లో పనిచేయాలని సూచించారు. తిరిగి ప్రారంభిస్తున్నామని%ొ%.గ్రామాల అభివృద్ధికి ముందుకు వచ్చే వారితో కలిసి పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామని సీఎం తెలిపారు.సచివాలయంలో మంగళవారం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ శాఖలపై సీఎం సమీక్ష చేశారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు అంశాలపై అధికారులకు దిశానిర్ధేశం చేశారు. 'గత ప్రభుత్వం తీరుతో గ్రామాల్లో ఖర్చు చేయాల్సిన నిధులు దారి మళ్లాయి%ొ%.దీని వల్ల కనీస స్థాయిలో కూడా మౌలిక సదుపాయాల కల్పన జరగలేదు. ప్రస్తుతం పంచాయతీ రాజ్ శాఖకు రావాల్సిన రూ.990 కోట్లను ఆర్థిక శాఖనుంచి విడుదల చేస్తున్నామన్నారు. ఇంటింటికీ కుళాయి ద్వారా మంచినీళ్లు అందించేందుకు కేంద్రం తీసుకొచ్చిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం ఉపయోగించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. జల్ జీవన్ మిషన్ పనుల్లో రాష్ట్రం 19వ స్థానానికి దిగజారిపోయిందంటే నాటి ప్రభుత్వ అలసత్వానికి ఉదాహరణ. జల్ జీవన్ మిషన్ కోసం రాష్ట్ర వాటా కింద ఆర్థిక శాఖ నుంచి రూ.500 కోట్లు వెంటనే విడుదల చేస్తాం. కేంద్రం ఇచ్చే నిధులను సద్వినియోగం చేసుకుని ఇంటింటికీ తాగునీరు అందిస్తాం. అలాగే రాబోయే ఐదు సంవత్సరాల్లో 17,500 కిలో మీటర్ల మేర సిమెంట్ రోడ్లు నిర్మాణం, 10 వేల కి.మీ సీసీ డ్రైనేజీ కాలవల నిర్మాణం జరపాలి. ఈ పనుల పూర్తికి ఎంత సమయం పడుతుంది%ొ%ఏడాదికి ఎంతమేర పనులు చేయగలరు అనేది లక్ష్యంగా నిర్ధేశించుకుని వెళ్లాలి.' అని సీఎం సూచించారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల ఎల్ఈడి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తే

మిగతా 2లో

# మళ్లీ కవితకు నిరాశే

- బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా
- కౌంటర్ కు సమయం కావాలన్న సిబిఐ



**న్యూఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ సీబీఐ,ఈడి కేసులో బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై ఇవాళ సుప్రీంలో విచారణ జరిగింది.కవిత కేసులో సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. హై కోర్ట్ తీర్పును కవిత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆమె బెయిల్ పిటిషన్‌పై ఇవాళ ఉదయం నుంచే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇవాళైనా కవితకు బెయిల్ లభిస్తుందని.. ఆమె కుటుంబంతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు భావించాయి. కానీ కవితకు మరోసారి షాక్ తగిలింది. అయితే నేడు సుప్రీం బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. వచ్చే మంగళవారం అంటే ఆగస్టు 27 కి వాయిదా వేసింది. శుక్రవారం నాటి కల్లా కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి ఆదేశాలు జారీ చేసింది. గురువారం వరకు కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి సుప్రింకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శుక్రవారం లోపు కవిత తరఫున న్యాయవాది రిజాయిండర్ దాఖలు చేయాలని ఆదేశించడం జరిగింది. ఇప్పటికే సీబీఐ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. కవిత కేసును జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిగింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో గత ఐదు నెలలుగా కవిత తీహార్ జైలులోనే ఉన్నారు. లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును కవిత ఆశ్రయించడం జరిగింది. లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో జూలై 1న కవిత బెయిల్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. లిక్కర్

మిగతా 2లో

## డాక్టర్లను కాపాడేందుకు

# జాతీయ స్థాయిలో టాస్క్‌ఫోర్స్




- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు
- కోల్‌కతా డాక్టర్‌పై హత్యాచారం కేసు విచారణ
- సుమోటాగా తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం
- త్వరగా అఫిడవిట్ దాఖలు చేయాలని సీబీఐకి సూచన
- రెండు నెలల్లోగా టాస్క్‌ఫోర్స్ నివేదిక ఇవ్వాలి
- టాస్క్‌ఫోర్స్ సభ్యులుగా డాక్టర్ నాగేశ్వరరావు, ఎయిమ్స్ డైరెక్టర్ శ్రీనివాస్
- కేసు విచారణ ఎల్లుండికి వాయిదా వేసిన ధర్మాసనం

**న్యూఢిల్లీ :** కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ-హాస్పిటల్‌లో ట్రెయినీ డాక్టర్‌పై హత్యాచారం ఘటనపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. గురువారం లోగా దర్యాప్తుపై అఫిడవిట్ దాఖలు చేయాలని సీబీఐని న్యాయస్థానం ఆదేశించింది. జాతీయస్థాయిలో నేషనల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి కూడా సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం ఘటనను సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా వైద్యుల భద్రతకు సూచనలు చేసేందుకు ప్రముఖ డాక్టర్లతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. టాస్క్ ఫోర్స్ సభ్యులుగా డాక్టర్ నాగేశ్వరరావు, ఎయిమ్స్ డైరెక్టర్ శ్రీనివాస్ ఉంటారు. అన్ని వర్గాలను టాస్క్ ఫోర్స్ సంప్రదించి రిపోర్టు తయారు చేయాలని, అన్ని ఆస్పత్రుల్లో సురక్షిత పరిస్థితులను కల్పించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. టాస్క్ ఫోర్స్ 2 నెలల్లో నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. కాగా ఈనెల 22 కల్లా వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం ఈ ఘటనపై నివేదిక ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసు విచారణను ఆగస్టు 22కి వాయిదా వేసిందీ.నియర్, జూనియర్ డాక్టర్ల భద్రతపై సిఫార్సులు చేయాల్సిందిగా టాస్క్‌ఫోర్స్‌కు న్యాయస్థానం బాధ్యతలు అప్పగించింది. కాగా సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్‌లో ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ అధిపతి డా.నాగేశ్వర్ రెడ్డి ఉన్నారు. విచారణ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ తీరుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే ఎందుకు ఎఫ్ఐఆర్ ఫైల్ చేయలేదని ప్రశ్నించింది. అంతమంది ఆస్పత్రిలో విధ్వంసం చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని న్యాయమూర్తులు నిలదీశారు. ఈ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజీనామా చేసిన వెంటనే మరో కాలేజీకి వెంటనే నియమించారంటూ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సందేహాలు వ్యక్తం చేశారు. కోల్‌కతా వైద్యురాలిపై

మిగతా 2లో

# నాన్నా ! మీ కలలు నెరవేరుస్తా



**న్యూఢిల్లీ :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా ఆయనకు లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం ప్రగాఢ నివాళి అర్పించారు. మాజీ ప్రధాని బోధనలు తనకు స్ఫూర్తి అని, భారత్ కోసం ఆయన కలలను తాను నెరవేరుస్తానని రాహుల్ తెలిపారు. ఢిల్లీలోని వీర్ భూమిలోని తన తండ్రి సమాధి వద్ద రాహుల్ పుష్పాంజలి ఘటించారు. 'దయార్ద్ర హృదయుడు, సామరస్యానికి, సుహృద్భావానికి ప్రతీక%ఁ% నాన్నా ! మీ బోధనలు నాకు స్ఫూర్తి, భారత్ కోసం మీ కలలు

మిగతా 2లో

# చీఫ్ మినిస్టర్..నా మాటలు గుర్తుంచుకో

- రేవంత్ కి కెటిఆర్ కౌంటర్
- రుణమాఫీ కోసం ఈ నెల 22న నిరసనలకు పిలుపునిచ్చిన బీఆర్ఎస్ మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా



**హైదరాబాద్:** సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఘాటుగా స్పందించారు. 'చీఫ్ మినిస్టర్ రేవంత్, నా మాటలు గుర్తుంచుకో' అంటూ ఎక్స్ వేదికగా

మిగతా 2లో

# రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తే.. వీపు చింతపండు అయితది

సందర్భంగా... సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తదితరులు పంజాగుట్టలోని రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... దేశంలో విప్లవాత్మక మార్పులకు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారన్నారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థలు రాజీవ్ గాంధీ హయాంలోనే బలోపేతమయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడమీలుగా మార్చుతామని తెలిపారు.
దివంగత మాజీ ప్రధానులు నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీలు దేశంలో సాగు నీటి ప్రాజెక్టులు కట్టారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1980లో దేశానికి టెక్నాలజీ పరిచయం చేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని ప్రశంసించారు. పంచాయతీరాజ్ వ్యవస్థలు రాజీవ్ గాంధీ బలోపేతం చేశారన్నారు. సోమాజిగూడలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ, విహెచ్, మేయర్ విజయలక్ష్మి, జగ్గారెడ్డి. పలువురు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పట్టుదలతోనే తెలంగాణ సాధ్యమైందన్నారు. దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత రాజీవ్ కే దక్కుతుందన్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రాజీవ్ గాంధీ రిజర్వేషన్లు తీసుకొచ్చారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. సచివాలయం ముందు రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తామని బిఆర్ఎస్ నేతలు అంటున్నారని, బిఆర్ఎస్ నేతలకు అధికారం పోయినా పొగరు తగ్గలేదని విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఉద్యమ ముసుగులో బిఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపణలు చేశారు. భవిష్యత్‌లోనూ బిఆర్ఎస్ నేతలకు అధికారం ఒక కల అని ఎద్దేవా చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కుటుంబాన్ని అవమానిస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదని రేవంత్ ప్రశ్నించారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నైతికత, చిత్తశుద్ధిని ప్రశ్నించాల్సిన అవసరం లేదన్నారు.

# డాక్టర్లను కాపాడేందుకు జాతీయ స్థాయిలో టాస్క్‌ఫోర్స్ ...

హత్యాచారం ఘటన.. దేశవ్యాప్తంగా వైద్యుల భద్రతకు సంబంధించిన వ్యవస్థీకృత సమస్యలపై ఆందోళనలు రేకెత్తిస్తోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం కేసుపై విచారణ జరిపింది. యువ వైద్యులు పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మహిళలు వారి విధులకు వెళ్లలేకపోయారంటే అక్కడి పరిస్థితులు భద్రంగా లేనట్టే. మనం వారికి సమానత్వాన్ని తిరస్కరిస్తున్నట్టే లెక్క అని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.కోల్‌కతా హత్యాచార ఘటనలో బాధితురాలి పేరు మీడియాలో రావడం, ఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రసారం కావడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తాము తీవ్ర ఆందోళన చెందుతున్నామని వ్యాఖ్యానించింది. 'ఇది చాలా ఆందోళనకరం' అని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అన్నారు.

# చీఫ్ మినిస్టర్..నా మాటలు గుర్తుంచుకో

వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వచ్చిన రోజే అంబేద్కర్ సచివాలయం పరిసరాల్లో నుంచి చెత్తను తొలగిస్తామని తెలిపారు. నీలాంటి ఢిల్లీ గులాంలు తెలంగాణ ఆత్మ గౌరవం, తెలంగాణ గొప్పతనాన్ని అర్థం చేసుకుంటారని ఆశించలేమని సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థుల ముందు నీచమైన పదజాలాన్ని ఉపయోగించడం ఆయన నైజం, వ్యక్తిత్వం, ఆయన పెంపకాన్ని సూచిస్తోందని మండిపడ్డారు. మానసిక రుగ్మత నుంచి రేవంత్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని కెటిఆర్ ఎద్దేవా చేశారు.రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, అందరికీ రుణాలు మాఫీ చేయలేదని ప్రతిపక్ష బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది. ఈ క్రమంలో రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు పిలుపునిచ్చింది. ఈ నెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు రుణమాఫీ ప్రయోజనం పొందలేదని, దీంతో వారు ఆందోళనలో ఉన్నారన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.2 లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయిందని చెబుతున్నారని, మరోవైపు మంత్రులు మాత్రం సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ పూర్తి కాలేదని చెబుతున్నారని... ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నరని ఆరోపించారు.రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. రుణమాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పారని, కానీ కేబినెట్ మాత్రం రూ.31 వేల కోట్లకు మాత్రమే అనుమతి ఇచ్చిందన్నారు. బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లకు మాత్రమే ఆమోదం తెలపడం ద్వారా రైతులను మోసం చేశారన్నారు. ఈ రూ.26 వేల కోట్లలో కేవలం రూ.18 వేల కోట్లు ఖర్చు చేశారని ధ్వజమెత్తారు.రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి మంత్రులు, కాంగ్రెస్ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల లక్షలాది మంది రైతులు రోజూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రతి రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సర్కారు... రుణమాఫీపై అడ్డగోలు ఆంక్షలు పెట్టి రైతులకు అన్యాయం చేస్తోందన్నారు. ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు.

# నాన్నా ! మీ కలలు నెరవేరుస్తా

నావే, నా వెంట మీ జ్ఞాపకాలతో వాటిని నెరవేరుస్తా' అని రాహుల్ గాంధీ 'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో పేర్కొన్నారు.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఘనంగా నివాళులు అర్పించింది. 'రాజీవ్ కోట్లాది మంది భారతీయుల్లో ఆశలు రేకెత్తించి, తన 'కనివిని ఎరుగని కృషి'తో భారత్‌ను 21వ శతాబ్దికి తెచ్చారు' అని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు.
అత్యంత పిన్నవయస్కుడైన ప్రధాని రాజీవ్ గాంధీ1984 నుంచి 1989 వరకు పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. 1991లో ఎల్‌టిటిఇ ఆత్మాహుతి బాంబర్ ఆయనను హత్య చేసింది.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా ఆయనకు ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం నివాళులు అర్పించారు. 'మన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీజీకి జయంతి సందర్భంగా నివాళి' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు.

# గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి వెలుగులు

తరవాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటి నిర్వహణ కూడా చేపట్టకుండా వదిలేసిన వైనాన్ని అధికారులు వివరించారు. ఇప్పుడు గ్రామాల్లో 60 శాతం లైట్లు మాత్రమే వెలుగుతున్నాయని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి రూ.482 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉందని..గత 5 ఏళ్లుగా ఆ నిధులు విడుదల చేయకపోవడం వల్ల కొత్త లైట్లు ఏర్పాటు, నిర్వహణ మూలన పడిందని అధికారులు తెలిపారు.
అయితే దశల వారీగా ఈ చెల్లింపులు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పంచాయతీల భవనాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని సిఎం సూచించారు. అలాగే గ్రామాల్లో చేపట్టే నరేగా పనులపై ఆయా గ్రామాల్లో తప్పనిసరిగా గ్రామ సభలు నిర్వహించాలన్నారు. కొత్త వ్యవస్థలు వచ్చినా గ్రామ సర్పంచిని గౌరవించుకోవాల్సిన అసవరముందని సీఎం అన్నారు. గత ప్రభుత్వ తీరువల్ల మూలనపడ్డ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాలను మళ్లీ ప్రారంభించాలని సీఎం చెప్పారు. నరేగా పనులపై చర్చించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 23వ తేదీన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు. క్టోబర్ 2వ తేదీ నుంచి చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలన్నిటినీ తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. 2014-19 మధ్య ఎన్టీఆర్ జలసిరి కింద 32,693 బోర్లు వేసి పంపు సెట్లు బిగిస్తే%ొ%గత ప్రభుత్వం కేవలం 2,580 పంపు సెట్లు మాత్రమే ఇచ్చిందని అధికారులు వివరించారు. రానున్న రోజుల్లో 10 వేల కిలోమీటర్ల డ్రైన్ లు, 2,500 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేయాలి అని లక్ష్యం గా పెట్టుకున్నామని%ొ%.అలాగే 5 లక్షల ఫామ్ పాండ్స్ తవ్వకాలు లక్ష్యంగా నిర్ధేశించుకున్నామని అధికారులు వివరించారు.రాష్ట్రంలో అడవుల పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపుపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. హార్టికల్చర్ తో కలుపుకుని రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ బెల్ట్ సాధించాలని సీఎం అన్నారు. నగర వనం కార్యక్రమం ద్వారా 175 నియోజకవర్గాల్లో, పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపు చేపట్టాలని సీఎం తెలిపారు. పకృతితో ప్రజలు మమేకమయ్యే పరిస్థితి కల్పించాలని ఆయన అభిప్రాయడప్డారు. పచ్చదనం పెంచేతే ప్రజలు ఆ ప్రాంతాలకు వచ్చి సేదతీరుతారని%ొ% .అలాంటి వాతావరణం కల్పించాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రాజెక్టులకు అనేక అవకాశాలున్నాయని%ొ%.ఆ దిశగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో అడవుల్లో టూరిజం అభివృద్ధికి కార్యక్రమాలుచేపట్టాలని సీఎం సూచించారు.ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. డిపోల్లో ఉన్న ఎర్రచందనం నిల్వలను పరిరక్షించాలని సూచించారు. 6 నెలలకు ఒక్క సారి ఎర్రచందనం వేలం నిర్వహించాలని సీఎం సూచించారు. మడ అడవుల అభివృద్ధి, పరిరక్షణ కోసం రాజీ లేకుండా పనిచేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ శాఖలో గత కొద్ది రోజుల్లో తీసుకున్న పలు నిర్ణయాలను, సంస్కరణలను ముఖ్యమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షలో వివరించారు.

గ్రామాల ముఖచిత్రం మార్చడంలో కీలకమైన పంచాయతీ రాజ్, రూరల్ డెవలెప్మెంట్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని%ొ%.నేడు మళ్లీ నిధులు, కొత్త విధానాల ద్వారా గ్రామాల్లో సమూల మార్పులు తీసుకువస్తామని ముఖ్యమంత్రికి పవన్ కల్యాణ్ తెలిపారు.

## మళ్లీ కవితకు నిరాశే

కేసులో కవితకు ట్రయల్ కోర్టు,హైకోర్టులో ఊరట లభించకపోవడంతో సుప్రీంకోర్టును కవిత ఆశ్రయించారు. క్కర్ పాలసీ ఈడీ కేసులో మార్చి 15న, సీబీఐ కేసులో ఏప్రిల్ 11న కవిత అరెస్ట్ అయ్యారు. కవిత బెయిల్ పిటిషన్లపై ఆగస్టు 12న దర్యాప్తు సంస్థలకు సుప్రీంకోర్టు నోటిసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈడీ, సీబీఐ తనపై నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆమె ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఢిల్లీ మద్యం కేసులో కవితకు పదే పదే నిరాశే ఎదురవుతోంది. ఇవాళ కూడా తిరిగి నిరాశే ఎదురైంది. ప్రతివాదుల వాదనలు వినకుండా మధ్యంతర ఉపశమనం కల్పించలేమని గత విచారణలో భాగంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు.కేసులో కవితకు ట్రయల్ కోర్టు,హైకోర్టులో ఊరట లభించకపోవడంతో సుప్రీంకోర్టును కవిత ఆశ్రయించారు. లిక్కర్ పాలసీ ఈడీ కేసులో మార్చి 15న, సీబీఐ కేసులో ఏప్రిల్ 11న కవిత అరెస్ట్ అయ్యారు. కవిత బెయిల్ పిటిషన్లపై ఆగస్టు 12న దర్యాప్తు సంస్థలకు సుప్రీంకోర్టు నోటిసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈడీ, సీబీఐ తనపై నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆమె ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఢిల్లీ మద్యం కేసులో కవితకు పదే పదే నిరాశే ఎదురవుతోంది. ఇవాళ కూడా తిరిగి నిరాశే ఎదురైంది. ప్రతివాదుల వాదనలు వినకుండా మధ్యంతర ఉపశమనం కల్పించలేమని గత విచారణలో భాగంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు.

## హైకోర్టుకు చేరిన జోతిష్యుడు వేణుస్వామి పంచాయితీ..

హైదరాబాద్: ప్రముఖ జోతిష్యుడు వేణుస్వామి వివాదం తెలంగాణ హైకోర్టుకు చేరింది. ఇటీవల నటుడు అక్కనేని నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థంపై ఆయన చేసిన వ్యాఖ్యలకు గాను మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చింది. తనకు నోటీసులు ఇవ్వడాన్ని హైకోర్టులో వేణుస్వామి సవాల్ చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన హైకోర్టు.. స్వామికి నోటీసులు ఇవ్వడానికి ఎలాంటి అర్హత ఉందని మహిళా కమిషన్‌ను ప్రశ్నించింది. అతను జ్యోతిష్యాల పేరుతో అసత్య, మోసపూరిత వ్యాఖ్యలు చేస్తున్నాడంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హైకోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను రేపటికి(బుధవారం) వాయిదా వేసింది.జ్యోతిష్యుడు వేణుస్వామి ప్రముఖులపై వ్యాఖ్యలు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తుంటారు. గతంలోనూ ఆయన అనేక మంది సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై మాట్లాడారు. నాగచైతన్య, సమంత వివాహ సమయంలోనూ వారు త్వరలో విడిపోతారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. అలాగే




కొణిదల ఉపాసన, యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ సహా అనేక మంది గురించి ఆయన తీవ్రంగా మాట్లాడారు. దీనిపై ఆయా హీరో, హీరోయిన్ల ఫ్యాన్స్ అతనిపై నిప్పులు చెరిగారు.అయితే తాజాగా నాగచైతన్య, శోభితా నిశ్చితార్థం జరగగా.. వారు త్వరలో విడిపోతారంటూ వేణుస్వామి చేసిన వ్యాఖ్యలపై అక్కినేని ఫ్యాన్స్ మండిపడ్డారు. అసలే సమంతతో విడిపోయి ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్న తమ అభిమాన హీరో జీవితం గురించి మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త జంట వైవాహిక జీవితంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని కొందరు జర్నలిస్టులు, ఫ్యాన్స్ ఆయనపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఆయనకు నోటీసులు జారీ చేశారు. అయితే నోటీసులు సవాల్ చేస్తూ ఆయన హైకోర్టు తలుపు తట్టారు.

## రాఖీ పండుగతో ఆర్టీసీ కాసుల వర్షం

**ఏకంగా 63.86 లక్షల మంది ప్రయాణం**

**ఉచితాన్ని ఉపయోగించుకున్న 41.74 లక్షల మంది మహిళలు**

**ఒక్క రోజులో 32 కోట్ల ఆదాయం**

**మహాలక్ష్మీ ద్వారా రూ .17 కోట్ల రాక**

**నగదు చెల్లింపులతో మరో 15 కోట్ల రాబడి**

**సిబ్బందిని అభినందించిన మంత్రి పొన్నం**



రాఖీ పౌర్ణమితో పాటు వరుస సెలవులు రావడంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) రికార్డు స్థాయిలో ప్రయాణికులు ప్రయాణించారు. రాఖీ సందర్భంగా 63.86 లక్షల మందిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చినట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కరోజులో 41.74 లక్షల మంది మహిళలు ఉపయోగించుకున్నారని పేర్కొన్నారు. 21.12 లక్షల మంది నగదు చెల్లించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసినట్లు పొన్న వివరించారు.ఈ క్రమంలో ఆర్టీసీకి రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చిట్లు తెలిపారు. రూ. 32 కోట్ల ఆదాయం వచ్చిందని వెల్లడించారు. ఇందులో మహాలక్ష్మి పథకం ద్వారా రూ.17 కోట్లు, నగదు చెల్లింపు టికెట్ల ద్వారా 15 కోట్ల వరకు వచ్చినట్లు ప్రకటించారు. ఆర్టీసీ చరిత్రలో ఒక్కరోజులో ఇంత మొత్తంలో ఆదాయం ఎప్పుడు లేదన్నారు. భారీ వర్షంలోనూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ సిబ్బందిని మంత్రి ప్రశంసించారు. ఆర్టీసి తన మొత్తం సామర్థ్యాన్ని ఉపయోగించుకుందని తెలిపారు.ఉద్యోగులు రాత్రి ,పగలు శ్రమించి డ్యూటీ చేశారని అభినందించారు. క్షేత్రస్థాయి సిబ్బందితో ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని రద్దీ ఉన్న రూట్లలో బస్సులు అదనంగా నడిపించినట్లు వివరించారు. రాఖీ పండగ ఉన్నప్పటికీ పని చేసిన ఆర్టీసి డ్రైవర్లు , కండక్టర్లను అభినందించరు. కొంత మంది డ్రైవర్లు, కండక్టర్లు ఫీల్డ్ లోనే బస్సుల్లో వారి సోదరీమణులు రాఖీలు కట్టారని పొన్నం గుర్తు చేశారు. కాగా మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసి లో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు.
రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సోదరులకు రాఖీ కట్టారని, వారందరినీ అభినందిస్తూ శుభకాంక్షలు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతంగా ఆర్టీసీ అమలు చేస్తోందన్నారు. ఆర్టీసీని ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రతి ఒక్కరికీ పొన్నం ధన్యవాదాలు తెలిపారు.

## మహారాష్ట్రలో ఎంవిఎతో పొత్తుకు సిద్ధం

**మజ్లిస్ రాష్ట్ర అధ్యక్షుడి ప్రతిపాదన**



ఛత్రపతి సంభాజీనగర్: రానున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి(ఎంవిఎ)తో కలసి పోటీ చేయాలని భావిస్తున్నట్లు ఎఐఎంఐఎం మాజీ ఎంపి ఇంతియాజ్ జలీల్ వెల్లడించారు. రాష్ట్రంలో శివసేన(షిండే), ఎన్‌సిపి(అజిత్ పవార్)తో కలసి అధికారాన్ని పంచుకున్న బిజెపిని ఓడించడమే తమ పార్టీ లక్షమని ఆయన ప్రకటించారు. ఎంఐఎం మహారాష్ట్ర విభాగ అధ్యక్షుడైన జలీల్ ముంబైలో పార్టీ సమావేశం అనంతరం మరాఠీ న్యూస్ చానల్ ఎబిపి మఝాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.
లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కూడా తాము ఎంవిఎకి ఈ ప్రతిపాదన చేశామని, బిజెపిని ఓడించడానికి తమతో చేతులు కలపవలసిందిగా మరోసారి వారికి విజ్ఞప్తి చేస్తున్నామని జలీల్ తెలిపారు. తమను కూటమిలో చేర్చుకోవడం అన్నంది ఇక వారి ఇష్టానికే వదిలివేస్తున్నట్లు ఆయన తెలిపారు. తమను కలుపుకుని ముందుకు వెళితే అది వారికే(ఎంవిఎ) లాభమని, కాని పక్షంలో తాము ఒంటరిగానే పోటీ చేస్తామని ఆయన అన్నారు. తమకు కూడా కొంత బలం ఉందని, ఓటు బ్యాంకు ఉందని భావిస్తే తమతో చేతులు కలపడానికి వారు(ఎంవిఎ) సంసిద్ధత తెలియచేస్తారని, లేకపోతే దూరం పెడతారని జలీల్ వ్యాఖ్యానించారు.
ఎంఐఎం పట్ల ఎంవిఎ భాగస్వామ్య పక్షమైన శివసేన(యుబిటి)కు ఎటువంటి అభ్యంతరం ఉండదా అన్న ప్రశ్నకు బిజెపి ఇప్పటికే దేశాన్ని నాశనం చేసిందని, ఆ పార్టీని ప్రభుత్వం నుంచి దూరం చేయాలన్నదే తమ లక్షమని ఆయన అన్నారు. అయితే ప్రకాష్ అంబేద్కర్ సారథ్యంలోని వంచిత్ బహుజన్ అఘాడి(విబిఎ)తో పొత్తుకు ఆయన విముఖత వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది అక్టోబర్‌లో జరిగే అవకాశం ఉంది. కొద్ది నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికలలో మహారాష్ట్రలోని మొత్తం 48 లోక్‌సభ స్థానాలలో 31 సీట్లను ఎంవిఎ గెలుచుకుంది. అధికార మహాయుతి కూటమి కేవలం 17 స్థానాలను గెలుచుకుంది.

# మెట్రో కిటకిట.. రైలు ఎక్కేందుకే కటకట

**వర్షం దెబ్బకు పెరిగిన ట్రాఫిక్ జాంలు**

**బస్సులు వదిలి మెట్రో వైపు జనం పరుగులు**

**అన్ని స్టేషన్ల లోనే జన జాతరే**

**రైలులో అడుగుపెట్టేందుకు వీలు లేకుండా ప్రయాణీకులు**

హైదరాబాద్ సిటీలో వర్ష బీభత్సం ఎఫెక్ట్ ట్రాఫిక్ పై పడింది. రోడ్లపై నీళ్లు నిలవటంతో.. ట్రాఫిక్ జాం ఉంది. దీంతో ప్రయాణికులు అందరూ మెట్రో వైపు వెళ్లారు.. మామూలుగానే.. రెగ్యులర్ గా ఉదయం సమయంలో మెట్రో రైళ్లు కిటకిటలాడతాయి.. అలాంటిది.. రోజు వారీ కంటే అదనంగా వేలాది మంది ఒక్కసారిగా మెట్రో స్టేషన్లకు రావటంతో కిటకిటలాడుతున్నాయి.%సిటీ వ్యాప్తంగా ఉన్న అన్ని మెట్రో స్టేషన్లలోనూ రద్దీ విపరీతంగా పెరిగింది. దీంతో టికెట్ కౌంటర్ల దగ్గర క్యూ ఉంది. అదే విధంగా ఆన్ లైన్ ద్వారా టికెట్ బుక్ చేసుకుని ఫ్లాట్ ఫాంకు చేరుకుంటున్నారు ప్రయాణికులు. ఈ క్రమంలోనే రైలు ఎక్కేందుకు కూడా వెయిట్ చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అమీర్ పేట, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు, ఎల్బీ నగర్, దిల్ సుఖ్ నగర్, హైటెక్ సిటీ, ఉప్పల్ మెట్రో స్టేషన్లు అయితే తిరనాళ్ల జాతర ఉన్నట్లు ఉన్నారు ప్రయాణికులు.మెట్రోస్టేషన్లలో ఒక్కసారిగా పెరిగిన రద్దీతో.. రైలు ఎక్కాలంటే స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు. రెండు, మూడు రైళ్లకు ఆగితేనే ఎక్కగలుగుతున్నారు. ప్రతి మూడు నిమిషాలకు ఓ సర్వీస్ నడుస్తుంది.. ట్రాఫిక్ జాం, వర్షాలతో ప్రయాణికులు పెరగటంతో.. రైళ్లు సరిపోవటం లేదు. సర్వీసులు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు ప్రయాణికులు.వర్షాలు, ట్రాఫిక్ జాం వల్ల రెగ్యులర్ గా బైక్స్, కార్లలో వెళ్లే వేలాది మంది ఇప్పుడు మెట్రో వైపు రావటంతో రష్ పెరిగింది అంటున్నారు

# పొంగి పొర్లుతున్న ఫతేపూర్ మూసి వాగు



**శంకర్పల్లి ఆగస్టు 20: (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మండల పరిధిలోని టంగటూరు, ప్రొద్దటూరు, మునిసిపల్ పరిధిలోని ఫతేపూర్ వాగులు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచి కురుస్తున్న భారీ వర్షం కారణంగా టంగటూరు, ప్రొద్దుటూరు, ఫతేపూర్ వాగులోకి వరద నీరు భారీగా చేరుతోంది. టంగుటూరు గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలోకి వరదనీరు భారీగా చేరి ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాగుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గ్రామ పంచాయతీ, మునిసిపల్ సిబ్బంది హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కురుస్తున్న వర్షాలకు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాగు వద్ద ప్రజలు, యువత సెల్ఫీలు దిగి ముచ్చట పడుతున్నారు.

# రామంతాపూర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం



**శంకర్‌పల్లి: ఆగస్టు 20: (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి రామంతపూర్ ఏడవ వార్డులో గల ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా జరిగింది. ప్రముఖ వ్యాపారస్తుడు పెద్ది వినోద్ కుమార్, శిరీష దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మహిళలు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సీరియల్ యాక్టర్ లక్ష్మి పూజలు



**శంకర్‌పల్లి: ఆగస్టు 20: (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం కలిసుందాం రా, సాధన, కుంకుమ పువ్వు, అమ్మాయి గారు సీరియల్ యాక్టర్ లక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూజారి సాయి శివ ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మరకత లింగాన్ని దర్శించుకోవడం తన జన్మ ధన్యమైందని ఆమె అన్నారు. మిస్టర్ బచ్చన్, స్కంద, తమ్ముడు, సోగ్గాడు చిన్నినాయన, యాత్ర 2, సినిమాల్లో నటించానని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ రాజు, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్ ఆమెకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి జనార్దన్, కమిటీ సభ్యులు హనుమంతు పాల్గొన్నారు.

# బాబోయ్ వాన..! హైదరాబాద్‌ను వణికిస్తున్న వరుణుడు.. జీహెచ్ఎంసీ అలర్ట్



**హైదరాబాద్:** మంగళవారం తెల్లవారు జాము 3గంటల నుంచి మొదలైన వర్షం మధ్యాహ్న సమయంలో కాస్త ఊరటించింది. ఇక సాయంత్రానికి ఒక్కసారిగా మబ్బులు కమ్మేసి కుమ్మరించింది. హైదరాబాద్ వ్యాప్తంగా ఒక్కసారిగా ఉరుములు,మెరుపులతో వర్షం పడింది. ఏకదాటిగా కురిసిన వర్షానికి నగరంలో ఎక్కడ చూసిన ఆగి ఉన్న నీళ్లతో చెరువులను తలపించింది. ఎక్కడ మ్యాన్ హౌల్ ఉందో.. ఎక్కడ రోడ్డులు ఉన్నాయో తెలియకుండా పోయింది.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో భాగ్యనగరం అతలాకుతలమైంది. మంగళవారం నగరంలో మరోసారి కుండపోత వర్షం కుమ్మరించింది. సోమవారం కురిసిన వర్షానికే ఇంకా నగరవాసులు కోలుకోలేదు. మళ్లీ వర్షం కురుస్తుండటంతో ప్రజలు వణికిపోతున్నారు. మంగళవారం సాయంత్రం పంజాగుట్ట, బేగంపేట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఎటు చూసిన మోకాళ్లలోతు వరద నీటి ప్రవాహంతో వాహనదారులు నరకయాతన పడ్డారు. పలు చోట్ల ట్రాఫిక్ స్తంభించడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.. జీహెచ్ఎంసీ అధికార యంత్రాంగం, డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యాయి.సికింద్రాబాద్ లోని జవహర్ నగర్, పాపయ్య నగర్, సంతోష్ నగర్ లో వర్షపు ఇళ్లలోకి వచ్చి చేరింది. అటు, మలక్‌పేట ప్రధాన రహదారి రైల్వే బ్రిడ్జి కింద భారీగా వరద నీరు చేరడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంకటేశ్వరనగర్, ఇందర్‌సింగ్ నగర్, వాణినగర్‌లలో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

# భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార రాజీవ్ గాంధీ: రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు భీమ్ భరత్






**మొయినాబాద్: ఆగస్టు 20: (డైలీ రిపోర్ట్):** భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి, భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు భీం భరత్ అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మొయినాబాద్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చేవెళ్ల బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమ్య రెడ్డి, చేవెళ్ల మహిళా అధ్యక్షురాలు సమతా వెంకట్ రెడ్డి, మొయినాబాద్, శంకర్‌పల్లి మండల అధ్యక్షురాలు కావ్య, నాగమణి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షురాలు అమృత, సుశీల, జిల్లా సెక్రెటరీ పుష్పమ్మ, మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ పుష్ప, శ్రీలత, అండాలు, సరస్వతి పాల్గొన్నారు.

# మోకిల తాండ ప్రాథమిక పాఠశాలకు సి సి కెమరాలు అందజేసిన వర్త్య బాబు నాయక్.

**శంకరపల్లి :ఆగస్ట్ 20: (డైలీ రిపోర్ట్)** మోకిల తండా ప్రాథమిక పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులను సమకూర్చుతున్న గ్రామ/ తాండ వాసి వర్త్య బాబు నాయక్ సోమవారం పాఠశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా బాబు నాయక్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాలుగా రక్షణగా ఉండడం కోసం అలాగే పాఠశాలలో సాయంత్రం వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఉండడాని కోసమై ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి సంకల్పించానని తెలియజేశారు.పాఠశాలలో గ్రామంలోని ఎంతోమంది యువకులు తమ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం మంచి పరిణామం అటువంటి మొక్కలు ఎదగకుండానే తుంచి వేయడం జరుగుతూ ఉన్నది. అలాంటివి ఇకముందు జరగకుండా ఈ సీసీ కెమెరాలు ఎంతగానో దోదపడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామంలోని యువకులు మన గ్రామ పాఠశాలలోని సమస్యలు తెలుసుకొని కనీస వసతుల కల్పనకు ముందుకు వచ్చి సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు. తనవరకు పాఠశాలకు కావలసిన అన్ని రకాల మౌలిక వసతులను దశలవారీగా చేపడుతానని.. పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపునకు, విద్యార్థులలో క్రమశిక్షణకు, విద్యార్థులు అన్ని రంగాల్లో మంచిగా రాణించేందుకు తన వంతు సహకారం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ యువకులు సోమలానాయక్, సురేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .



## కోల్‌కతా హత్యాచార ఘటనపై

# సుప్రీం సంచలన వ్యాఖ్యలు..






దేశవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో సుప్రీం కోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. ఇందులో భాగంగానే మంగళవారం విచారణ చేపట్టి సుప్రీం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారు తీరును సుప్రీం ధర్మాసనం తీవ్రంగా ఖండించింది. మెడికల్ ప్రిన్సిల్ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది...కోల్‌కతా వైద్యురాలి హత్యాచార, హత్య ఘటనపై దేశం మొత్తం ఆగ్రహిస్తున్న విషయం తెలిసిందే. ఈ దారుణ సంఘటనపై దేశ ప్రజలంతా ముక్త కంఠంతో ఖండిస్తున్నారు. దారుణానికి ఒడిగట్టిన వారిని అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం సీబీఐ ఈ కేసును విచారిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బాధితురాలి తండ్రి ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారిన విషయం విధితమే.దేశవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో సుప్రీం కోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. ఇందులో భాగంగానే మంగళవారం విచారణ చేపట్టి సుప్రీం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారు తీరును సుప్రీం ధర్మాసనం తీవ్రంగా ఖండించింది. మెడికల్ ప్రిన్సిల్ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. నేరాన్ని ఉదయాన్నే గుర్తించినట్లు తెలిసినా.. ప్రిన్సిపల్ ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని కోర్టు వ్యాఖ్యానించింది.

ప్రిన్సిపల్ ప్రవర్తనపై అనుమాలు ఉన్నా.. అతడిని వెంటనే మరో కాలేజీకి ఎలా నియమించారని సీజేఐ జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రశ్నించింది. ఇక ఎఫ్ఐఆర్ నమోదు కూడా ఆలస్యమైంది. మృతదేహాన్ని అంత్యక్రియలకు అప్పగించిన మూడు గంటల తర్వాత రాత్రి 11.45 గంటలకు ఎందుకు నమోదు చేయాల్సి వచ్చింది? ఆసుపత్రి అధికారులు, కోల్‌కతా పోలీసులు అప్పటిదాకా ఏం చేస్తున్నారు అంటూ ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది.ఇక పలు మీడియా సంస్థల తీరుపై కూడా కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితురాలి ఫొటో, పేరును ఎలా ప్రచురిస్తారంటూ ప్రశ్నించింది. అలాగే వ్యవస్థలో ఉన్న కొన్ని లోపలపై కూడా ధర్మాసం పలు కీలక ప్రశ్నలను సంధించింది. మహిళలు ఉద్యోగాలకు వెళ్లే పరిస్థితి లేకపోతే.. పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోతే వారికి మనం సమానత్వాన్ని నిరాకరిస్తున్నట్లేనని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుత రోజుల్లో చాలా మంది యంగ్ డాక్టర్లు 36 గంటలు ఏకధాటిగా పనిచేస్తున్నారు. వారికి పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం ఓ జాతీయ ప్రొటోకాల్‌ను రూపొందించడం అత్యవసరమని కోర్టు వెల్లడించింది. ఇందుకోసం వెంటే ఓ జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేషనల్ గ్యాస్ట్రాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సర్జన్ వైస్ అడ్మిరల్ ఆరే సరిన్ తదితరులు సభ్యులుగా ఉంటారని ధర్మాసనం తెలిపింది. రెండు వారాల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని నేషనల్ టాస్క్‌ఫోర్స్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. మరోవైపు డాక్టర్ల విధుల బహిష్కరణతో చాలా మంది రోగులు ఇబ్బందిపడుతున్నారని, తక్షణమే తమ నిరసనలు విరమించాలని డాక్టర్లకు సుప్రీంకోర్టు విజ్ఞప్తి చేసింది. అనంతరం ఈ విచారణను సుప్రీంకోర్టు గురువారానికి వాయిదా వేసింది.

# అమ్మాయిలకు రక్షణేది..? వెలుగులోకి మరో దారుణం.. పాఠశాలలోనే చిన్నారులపై లైంగిక దాడి..



కోల్‌కతాలో అభయపై అత్యాచారం.. హత్య ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి.. కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆందోళనలు జరుగుతున్నాయి.. ఈ క్రమంలో ఇద్దరు బాలికలపై లైంగిక వేధింపుల ఘటన మహారాష్ట్రలో సంచలనంగా మారింది..

కోల్‌కతాలో అభయపై అత్యాచారం.. హత్య ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి.. కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆందోళనలు జరుగుతున్నాయి.. ఈ క్రమంలో ఇద్దరు బాలికలపై లైంగిక వేధింపుల ఘటన మహారాష్ట్రలో సంచలనంగా మారింది.. దీంతో ముంబై శివార్ల లోని బద్లాపూర్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మూడు, నాలుగేళ్ల ఇద్దరు బాలికలపై స్కూల్ స్వీపర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు.. కిండర్ గార్టెన్ విద్యార్థులపై లైంగిక దాడిని నిరసిస్తూ స్థానికులు భారీ ఆందోళన చేపట్టారు. బాలికలు చదువుతున్న స్కూల్ ఎదుట నిరసనకు దిగారు. అంతేకాకుండా బద్దాపూర్ రైల్వే స్టేషన్‌ను ముట్టడించారు. పోలీసులు వాళ్లను అడ్డుకోవడంతో రాళ్ల దాడికి దిగారు. బాలికలు చదువుతున్న కో-ఎడ్ పాఠశాలను కూడా నిరసనకారులు ధ్వంసం చేశారు. పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు లాఠీఛార్జ్ చేశారు.ఆందోళనకారులు లోకల్ రైళ్లను నిలిపివేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై మహారాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. దోషులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని.. కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం ఏక్‌నాథ్ షిండే ప్రకటించారు. ఈ ఘటనపై సిట్ ఏర్పాటు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం ఫడ్నవీస్ ప్రకటించారు. సిట్ దర్యాప్తు చేసి నివేదిక ఇస్తుందని కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.ఇద్దరు నాలుగేళ్ల చిన్నారులపై స్వీపర్ లైంగికదాడికి పాల్పడడంపై స్థానికులు మండిపడుతున్నారు. కాగా.. ఈ ఘటనపై స్కూల్ యాజమాన్యం స్పందించింది.. ఇప్పటికే ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేసినట్లు వెల్లడించింది..



# కళ్యాణ్ రామ్ కాస్ట్లీ సాంగ్

నందమూరి కళ్యాణ్ రామ్ ప్రస్తుతం పాన్ ఇండియా రేంజ్ కథలతో సినిమాలు చేసుకుంటూ ముందుకి వెళ్తున్న సంగతి తెలిసిందే. బింబిసారా మూవీ తర్వాత కళ్యాణ్ రామ్ కథల ఎంపికలో కూడా యూనివర్శల్ అప్పీల్ ఉండే విధంగా చూసుకుంటున్నారు. ఇదిలా ఉంటే రీసెంట్ గా అమిగోస్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చిన కళ్యాణ్ రామ్ డిజాస్టర్ ని ఖాతాలో వేసుకున్నారు.

ఇదిలా ఉంటే నవీన్ మేడారం దర్శకత్వంలో ఎప్పుడో డెవిల్ అనే ప్రాజెక్ట్ ని ఎనౌన్స్ చేశారు. పాన్ ఇండియా రేంజ్ లో ఈ మూవీ తెరకెక్కుతుంది అని ఒక ఫస్ట్ లుక్ పోస్టర్ తో అనౌన్స్ చేశారు. ఆ తరువాత ఇప్పటి వరకు డెవిల్ మూవీ గురించి ఎలాంటి అప్డేట్ లేదు.

ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతుందని తెలుస్తుంది. కళ్యాణ్ రామ్ కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ మూవీ పీరియాడికల్ జోనర్ లో తెరకెక్కుతుంది.

ఈ సినిమాలో బ్రిటిష్ గవర్నమెంట్ లో పని చేసి ఇండియన్ స్పైగా కళ్యాణ్ రామ్ కనిపిస్తాడని తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాకి సంబందించిన ఒక సాంగ్ ని రీసెంట్ గా అన్నపూర్ణ స్టూడియోస్ లో చిత్రీకరించినట్లు తెలుస్తుంది. ఏకంగా ఈ సాంగ్ కోసం మూడు కోట్లు ఖర్చు చేసినట్లు టాక్. బాలీవుడ్ బ్యూటీ ఎల్నాజ్ నురూజిని కనిపించబోతుంది అని తెలుస్తుంది. జర్మన్ యాక్టర్ కమ్ మోడల్ అయిన ఈమె హిందీ సినిమాలలో ఐటెం సాంగ్స్ తో రాణిస్తుంది.

ఈమెని ఇప్పుడు కళ్యాణ్ రామ్ డెవిల్ మూవీలో ప్రత్యేక గీతంలో నర్తించినట్లు తెలుస్తుంది. ఇక బృందా మాస్టర్ ఈ సాంగ్ కొరియోగ్రఫి చేయగా హర్షవర్ధన్ రామేశ్వరాన్ ఈ సినిమాకి మ్యూజిక్ అందిస్తున్నారు.

ఇక శ్రీకాంత్ విస్సా ఈ మూవీకి కథ మాటలు అందిస్తూ ఉండటం విశేషం. ఈ సినిమాని అభిషేక్ పిక్చర్స్ బ్యానర్ పై అభిషేక్ నామా భారీ బడ్జెట్ తో నిర్మిస్తూ ఉండటం విశేషం. ఇక ఆర్ఆర్ఆర్ సినిమాలో బ్రిటిష్ ఆఫీసర్ గా నటించిన ఎడ్వర్డ్ సోనాన్ బ్లిక్ కీలక పాత్రలో నటిస్తున్నాడు.

# మహేష్‌తో గురూజీ.. వైరల్ అవుతున్న ఫోటో..!

సూపర్ స్టార్ మహేష్ ప్రస్తుతం త్రివిక్రమ్ డైరెక్షన్ లో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను హారిక హాసిని బ్యానర్ లో నిర్మిస్తున్నారు. సినిమాలో పూజా హెగ్డే శ్రీలీల హీరోయిన్స్ గా నటిస్తున్నారు. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలోని సాంగ్స్ ఇప్పటికే కంపోజింగ్ పూర్తయినట్టు తెలుస్తుంది. రీసెంట్ గా సినిమా మరో షెడ్యూల్ స్టార్ట్ చేయగా సెట్స్ లో మహేష్ త్రివిక్రం మరో నటుడు జయరాం తో కలిసి దిగిన ఫోటో బయటకు వచ్చింది.

త్రివిక్రమ్ సినిమాల్లో జయరాం ఎక్కువగా కనిపిస్తున్నారు. ఆల్రెడీ ఆయన చేసిన అల వైకుంఠపురములో సినిమాలో కూడా జయరాం నటించారు. ఇక ఇప్పుడు మహేష్ సినిమాలో కూడా ఆయన ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తున్నట్టు తెలుస్తుంది. క్యాజువల్ గా ముగ్గురు కలిసి దిగిన ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సినిమాలో వీరిద్దరి మధ్య ర్యాపో కూడా బాగా కుదిరిందని తెలుస్తోంది. మహేష్ తో స్క్రీన్ షేర్ చేయడం గురించి తన సంతోషాన్ని వెల్లడించారు జయరాం.



కృష్ణ గారి సినిమాలు చూస్తూ పెరిగాను ఇప్పుడు ఆయన తనయుడితో సినిమాలు చేస్తున్నానని జయరాం తన ఇన్ స్టాగ్రామ్ లో రాసుకొచ్చారు. మహేష్ తో ఒకసారి కలిసి నటిస్తే వారు మళ్లీ మళ్లీ నటించాలని అనుకుంటారు. ఇక త్రివిక్రమ్ మహేష్ కాంబో విషయానికి వస్తే ఆల్రెడీ అతడు ఖలేజా సినిమాలు చేశారు కాబట్టి ఈ కాంబోపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. సర్కారు వారి పాట తర్వాత మహేష్ చేస్తున్న ఈ సినిమాతో ఈసారి పాన్ ఇండియా రేంజ్ లో సత్తా చాటాలని చూస్తున్నాడు. ఏప్రిల్ 28న ముందు రిలీజ్ అనుకున్న ఈ సినిమా కాస్త ఆగష్టుకి వాయిదా పడింది. మరి అనుకున్న విధంగా ఆగష్టు 11న రిలీజ్ చేస్తారా లేదా అన్నది చూడాలి.

# నెలకో లక్ష అందుకు ఖర్చు పెడుతున్న తాప్సీ..!



హీరోయిన్ గా ఛాన్స్ లు దక్కించుకోవడం కాదు వచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోవడం.. ఆడియన్స్ లో ఏర్పడిన ఇమేజ్ ని కాపాడుకోవడం కూడా వాళ్ల మీద ఉంటుంది. ముఖ్యంగా హీరోయిన్స్ అంటే ఎప్పుడూ ఫ్యాన్స్ ని ఆడియన్స్ ని మెప్పించే అందంతో ఉండాలి. దానికి పర్ఫెక్ట్ డైట్ ఫాలో అవ్వాల్సి ఉంటుంది. ఎలా పడితే అలా.. ఏది పడితే అది తినేస్తే అందంగా కనిపించడం కష్టం. అందుకే కథానాయికలంతా కూడా వారి డైటీషియన్‌కి లక్షలు ఖర్చు పెడుతున్నారు. ఈ క్రమంలో తన డైటీషియన్ ఖర్చు గురించి చెప్పి సర్ ప్రైజ్ చేసింది తాప్సీ పన్ను.తను నెలకు 1 లక్ష రూపాయలు డైటీషియన్‌కి ఖర్చు చేస్తానని చెప్పుకొచ్చింది. తన తండ్రికి ఇష్టం లేకపోయినా సరే వాటిని ఖర్చు పెడతాను అంటుంది. డబ్బు విషయంలో అందరి తండ్రుల్లానే తన ఫాదర్ కూడా ఆలోచిస్తారని.. తన చిన్నతనంలో ఫాదర్స్ డే రోజు కూడా 10 రూపాయలు అందుకోలేకపోయానని అన్నారు తాప్సీ. ఆయనతో తన కోసం డబ్బు ఖర్చు పెట్టమని చెప్పడం చాలా కష్టమని.. అయితే డైటీషియన్ అనేది నేను చేస్తున్న వృత్తికి చాలా అవసరమని.. అందుకోసం దానికి తగిన మొత్తాన్ని ఖర్చు పెడుతున్నానని అన్నారు తాప్సీ. సినిమాలో చేస్తున్న పాత్రని బట్టి అందుకు తగినట్టుగా కనిపించేందుకు కూడా డైట్ ఫాలో అవ్వాల్సి ఉంటుందని.. దాన్ని బట్టి కూడా ఫుడ్ తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు తాప్సీ. తను మాత్రమే కాదు డైజేషన్ ప్రాబ్లం వల్ల తాప్సీ మదర్ కూడా డైటీషియన్ కి డబ్బు చెల్లిస్తుందని.. ఏదైనా అనుకున్న దానికి సమాధానం వచ్చే దాకా ఆగే ప్రసక్తే లేదని.. తన పేరెంట్స్ తనని అలా పెంచారని అన్నారు. ఇక తాప్సీ సినిమాల విషయానికి వస్తే షారుఖ్ ఖాన్ తో కలిసి చేస్తున్న సినిమా ఈ ఏడాది చివర్లో రిలీజ్ అవుతుంది. ఇదే కాకుండా మరో రెండు సినిమాలు చేస్తుంది తాప్సీ.

# స్లీవ్ లెస్ బ్యాక్ అందాలతో రెచ్చగొడుతున్న అనుపమ



గత ఏడాది కార్తికేయ 2 18 పేజెస్ సినిమాలతో వరుస రెండు హిట్స్ ని ఖాతాలో వేసుకున్న అందాల భామ అనుపమ పరమేశ్వరన్. ప్రస్తుతం ఈ అమ్మడు డీజే టిల్లు స్క్వేర్ మూవీని చేస్తుంది. ఈ మూవీలో రొమాంటిక్ రోల్ లో ఈ అమ్మడు కనిపించబోతున్న సంగతి తెలిసిందే. దానికి సంబందించిన ఫస్ట్ లుక్ ని కూడా ఇప్పటికే రివీల్ చేశారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈ అమ్మడుని మరికొన్ని సినిమాల కోసం సంప్రదిస్తున్నట్లు తెలుస్తుంది. తమిళ్ భాషలో కూడా కొన్ని ప్రాజెక్ట్స్ కి గ్రీన్ సిగ్నల ఇచ్చిందని టాక్. కెరియర్ ఆరంభంలో కాస్త పద్దతైన పాత్రలలో కనిపించిన ఈ మల్లు బ్యూటీ కెరియర్ లో వరుస డిజాస్టర్ సినిమాలని ఖాతాలో వేసుకుంది. అయితే తరువాత ఫిట్ నెస్ మీద ఫోకస్ పెట్టి పూర్తిగా స్లిమ్ అయిన ఈ ముద్దుగుమ్మ గ్లామర్ షోకి తెరతీసింది. రౌడీ బాయ్స్ సినిమాలో ఏకంగా బోల్డ్ ఇంటిమేట్ కిస్సింగ్ సన్నివేశాలలో కూడా రెచ్చిపోయి నటించింది. ఆ తరువాత అనుపమ పరమేశ్వరన్ రెగ్యులర్ గా గ్లామర్ షో చేస్తూ కుర్రాళ్ళలో ఫాలోయింగ్ పెంచుకుంటుంది. ఈ మధ్యకాలంలో మెల్లమెల్లగా అందాల ప్రదర్శనలో అన్ని హద్దులు చెరిపేసి మరింతగా రెచ్చిపోతుంది. ఈ బ్యూటీ అందాలకి కుర్రకారు కూడా ఫిదా అయిపోయి ఏకంగా లక్షల్లో ఆమె ఫోటోలని ఇన్స్టాగ్రామ్ లో వీక్షిస్తున్నారు. తాజాగా మరో సారి ఈ అమ్మడు గ్లామర్ షోతో రెచ్చిపోయింది. బ్లాక్ డ్రెస్ లో స్లీవ్ లెస్ బ్లౌజ్ వేసుకొని ట్రెడిషనల్ స్టైల్ లో హాట్ ఫోజులతో రెచ్చిపోయింది.

ముఖ్యంగా బ్యాక్ అందాలు చూపిస్తూ రెచ్చగొడుతుంది. అదే సమయంలో చున్నీ చాటు నుంచి ఎద అందాలు కూడా తనివితీరా చూపిస్తుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ గా మారాయి. ఈ ఫోటోలకి ఏకంగా ఐదు లక్షల మందికి పైగా లైక్ చేయడం విశేషం. ఈ స్థాయిలో అనుపమ గ్లామర్ షోతో రెచ్చిపోతూ ఉంటే ఇక స్టార్ హీరోయిన్ అయిపోవడం ఖాయం అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# బెడ్డెక్కి అంతా చూపిస్తున్న హాటీ



హుషారు సినిమా తో హీరోయిన్ గా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది దక్ష నగర్కర్. మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు సాధించింది. ఆ తర్వాత బంగార్రాజు సినిమాలో నాగచైతన్యతో ఆడి పాడింది. సినిమాలో చేసింది చిన్న పాత్ర అయినప్పటికీ మంచి గుర్తింపు అయితే లభించింది ఆమెకు. ఇక ఈ సినిమా ఈవెంట్లో నాగచైతన్యకు దక్ష ఇచ్చిన రియాక్షన్ స్మైల్ అప్పట్లో వైరల్ గా మారింది. ఆమె గురించి రకరకాల కామెంట్స్ కూడా చేశారు.

ఇక సోషల్ మీడియాలో ఎప్పుడూ ఆక్టివ్ గా ఉండే భామ.. తన అందాలను ఆరబోస్తూ ఉంటుంది. అసలే సమ్మర్ ఇక ఈ భామ అందాలతో కుర్ర కారకు చెమటలు పట్టిస్తుంది. సోషల్ మీడియాలో అందల ఆరబోతతో అల్లాడిస్తోంది. హీరోయిన్ గా ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు తక్కువే అయినా కూడా పాపులారిటీ మాత్రం బాగానే దక్కించుకుంది. తన అంద చందాలతో కొర్రకాలను టెంప్ట్ చేస్తూ ఆకట్టుకుంటుంది.

ఈ అమ్మడు ప్రస్తుతం సోషల్ మీడియాలో చేస్తున్న అందాల ఆరబోత ఓ రేంజ్ లో కుర్రకారును రెచ్చగొట్టే విధంగా ఉంటుంది. తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోల్లో బెడ్ ఎక్కి అంతా చూపిస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. చేతులు పైకెత్తి తన ఎద అందాలను పరవాలను చూపిస్తూ కుర్రకారు కు నిద్ర లేకుండా చేస్తుంది. ఇలాంటి ఫోటో షూట్స్ తో రెచ్చగొడుతున్నారు ఏంటి మేడం అంటూ కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటే మరి కొందరు మరో రకంగా కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి ఈ అమ్మడు త్వరలోనే ఇండస్ట్రీలో పెద్ద హీరోలకు జోడీగా సినిమాల్లో నటించేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తూ తన హాట్ ఫోటో లను షేర్ చేస్తూ వస్తుంది. సినిమా ల్లో బ్యాక్ టు బ్యాక్ నటిస్తూనే మరో వైపు సోషల్ మీడియాలో కూడా అందాలతో ఇలా రెచ్చగొడుతూ ఉండటం వల్ల ఈ మధ్య కాలంలో ఈ అమ్మడి పాపులారిటీ బాగా పెరిగింది. ప్రస్తుతం ఈ భామ రావణాసుర చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాలో ఐదుగురు హీరోయిన్స్ ఉండగా అందులో దక్ష ఒకరు. రవితేజ హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే.